బాపూజీ

by

నవయుగ కవి చక్రవర్తి జాషువ

69) కటికచీకటి బందిఖానాలలోనుంచి
కఠినశిక్షలు ప్రయోగంబుజేసి
కీల్తుపాకులు ఫిరంగీలు మింటికి గాల్చి
బ్రిటను పటుత్వంబు వెల్లడించి
గాభరాపెట్టు బందోబస్తూ లోనరించి
వెలయిచ్చి కొన్న దోర్బలము జూపి
రాజన్యవిద్రోహ వ్యాజంబు గల్పించి
యొక్కరి నిద్దరి నురికి బంపి

70) భూమిపతులకుండు మొనగానితనమెల్ల
నిఖిల చిత్రగతుల నెరపినారు
మౌనముద్రగాని మందస్మితముగాని
చెదరదయ్యె గాంధిజీ ముఖాన

71) వేళాకోళము సిగ్గుచేటగుచు నవ్వించెన్ దిశాగోళమున్
పోలీసన్నల మొద్దుకత్తి బెదరింపుల్, దేశభక్తాళికిన్
గేళీసౌధములయ్యె జైళ్ళకట ! యాంగ్లేయ ప్రభుత్వ ప్రతి
ష్ఠాలీలావాటి చిన్నబుచ్చుకొనియెన్ స్వాంతంబునన్ గుట్టుగన్.

72) అడుగు వేయిన్నూరు లడిగి బేరము సేయ
సకల భారతభూమి సంచరించి
నగవు ముప్పదికోట్ల జగము నాకర్షింప
స్వాంతముల్ కరుగ నుపన్యసించి
పలుకు పందుము రత్నములకు తూకము దూగ
పరిపాలకులతోడ వ్యవహరించి
వేషమాశాతాపవిశిఖంబు చల్లార్చ
మూరేడు వసనంబు మొలకు జుట్టి

73) బట్ట లుదుకుకొనుచు బట్టలు నేయుచు
పాలుపండ్లు గుడిచి బ్రదుకు నీడ్చి
సుకము మరగియున్న సోమరిభూమికి
కరవులేని బ్రతుకుదెరవు సూపె.

74) బాపూజీ నామరూపములు సొమ్ములుగాని
దినపత్రికలకు జీవనములేదు
గుజరాతు మునిపాదరజము సోకని పురీ
రత్నాల కర్థ మర్యాదలేదు
గన సబర్మతి మునీంద్రుని సమ్మతికిగాని
ధర్మసంస్థకు ప్రజాదరణలేదు
కస్తూరిబా భర్త పస్తు లారంభింప
జగతి వృత్తము బెత్తసాగలేదు

75) తఖీలి చేతబట్టి తాత ఖైదుకు బోవ
ప్రభుల సభకు నిబ్బరంబులేదు
రాజుగాని రాజు ప్రతిగాని ప్రతియౌచు
నేల నాల్గుచెరగు లేలసాగె.

76) పిల్లల వెంటబెట్టుకొని భిక్షకు బోవు కుటుంబివోలె, మా
చల్లని తాత, విశ్వపరిచారకు డర్ధదిగంబరేశ్వరుం
డల్లన నబ్ధియాత్రకు బ్రయాణ మొనర్చెడు వేళ జిత్తముల్
వెల్లువలై ప్రవించినవి ప్రేక్షకులౌ సరకారువారికిన్.

77) జలనిధిలోని యుప్పొకరి స్వాస్థ్యముగాదు, ప్రభుత్వ శాసనం
బులకు శిరస్సులేదు, ప్రభువుల్ దయమాలినవారు, సూర్యచం
ద్రులవలె నబ్ధులు, బుడమి, రోదసి, పేదలసొమ్ము, భరతీ
యుల నిబ్బూ పేదగంజికయయో! కరవయ్యెనే యుప్పురవ్వయున్.

78) జయజాయనాదముల్ దశదిశాతటపాటన మాచరింప, నా
క్షయమగు సర్వభారత భుజాలసంపద సంతరించి, భూ
దయితులతో నెదుర్కొను సుధాచరితుం గుజరాతునెట్టి, తా
తయుగని హైందవంబు మూడితంబయి పొంగె, మహాసముద్రమై.

79) పన్ను కట్టరాదు పరిపాలకులకు, శి
క్షింపనిండు కడకు చెరకు బొండు

జాతి ముక్తి కిదియ సరియైన పెరవంచు
హెచ్చారించి రెచ్చగొట్టసాగే.

80) అలఘు ఫిరంగి దెబ్బ కెదురై తల్యొడ్డిన శాంతియోద్ధలన్
గెలచుట దుస్తారంబు, తలక్రిందులు గావలే ముజ్జగంబు, క
త్తుల కసరత్తు ప్రేమరణదూతలవద్ద నిరర్థకంబుగున్
సలిలముహొంత నిప్పునకు సాగునే ప్రోన్నత సప్తజిహ్వకల్.

—జాషువ

February 1955

Acknowledgements to PALANA CAS Columbus Oh
